'ప్రజా పాలన'లో ఇష్టారాజ్యం

బీజేపీ రాష్ట్ర నాయకుడు నారాయణ రెడ్డి

మహదేవపూర్, జూన్ 17 : 'ప్రజా పాలన'లో ఇసుక అక్రమార్కుల ఇష్టారాజ్యం నడుస్తున్నదని బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి అన్నారు. లారీ ప్రమాదంలో మండలంలోని బీరసాగర్ గ్రామానికి చెందిన జైన మధునయ్య మృతి చెందగా, సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, మంత్రి శ్రీధర్‌బాబు స్పందించి బాధిత కుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీల ఓవర్ లోడ్, అతి వేగంతో అమాయక ప్రజలు మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో తాము అధికారంలో వస్తే ఇసుక మాఫీయా, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అక్రమ రవాణా బడా నాయకుల కనుసన్నల్లోనే జరుగుతున్నదని, అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఎంపీటీసీ చాగర్ల రవీందర్, బీజేపీ సీనియర్ నాయకులు కన్నెబోయిన ఐలయ్య యాదవ్, మనోజ్ ,రాజేశ్, సుమన్,కొక్కు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు నారాయణ రెడ్డి

చేనేత కార్మికులను ఆదుకోవాలి

టేకుమట్ల, జూన్ 17 : ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలని విజయ లక్ష్మి పారిశ్రామిక సహకార సంఘం(మ్యాక్స్) మండలాధ్యక్షుడు ఎం రాజేశ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ టెస్కో ద్వారా కొనుగోలు చేసిన కార్పెట్స్, వస్త్రాల బిల్లులు అందక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన మణీ సేవిం గ్స్ స్కీమ్‌కు ప్రస్తుత ప్రభుత్వం ఎనిమిది నెలలుగా మ్యాచింగ్ ఫండ్ కలుపడంలేదన్నారు. గత ప్రభుత్వంలో చేనేత కార్మికులు తీసుకున్న బ్యాంక్ రుణాలు కట్టలేని స్థితిలో ఉన్నారని వాటిని మాపి చేసి ఆదుకోవాలన్నారు. ఆరోగ్య కార్డులు, భీమా వర్తించడం లేదని, తిరిగి వాటిని వర్తింపచేయాలన్నారు. చేనేత సహకార సంఘా లు, మాక్స్ సంఘాల బకాయిల బిల్లులను చేనేత, జౌళిశాఖ కమిషనర్ వెంటనే విడుదల చేసి ఆదుకోవాలన్నారు. కార్మికు ల సమస్యలను ఎమ్మెల్యే సత్యనారాయాణరావు చేనేత, జౌళిశాఖ మంత్రి నాగేశ్వర్‌రావు దృష్టికి తీసుకెళ్లినందుకు కార్మికులు తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

పారదర్శకంగా ప్రాక్టికల్ పరీక్షలు

సింగరేణి జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్

భూపాలపల్లి రూరల్, జూన్ 17: ప్రాక్టికల్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించనున్నట్లు సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. సోమవారం జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈపీ ఆపరేటర్ ట్రైనీ పోస్టుల భర్తీకి నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ స్టేడియంలో జూన్ 18, 19వ తేదీల్లో ఈపీ ఆపరేటర్ ట్రైనీ పోస్టుల భర్తీకి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలను వీడియో గ్రఫీ ద్వారా చిత్రీకరించనున్నామని, అభ్యర్థులు నిర్ణీత సమయంలో హాజరు కావాలని సూచించారు. అధికారులు అంబేద్కర్ స్టేడియాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కవీంద్ర, ఏజీఎం జ్యోతి, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం, డీజీఎం రవికుమార్, ఏసీఎంవో పద్మజ, సింగరేణి అధికారులు రాజు, క్రాంతి కుమార్, శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సయ్యద్ హబీబ్ హుస్సేన్

3న ఉచిత బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంప్

భూపాలపల్లి రూరల్, జూన్ 17 : భూపాలపల్లి సింగరేణి ఏరియా దవాఖానలో జూలై 3న ఉచిత బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించనున్నట్లు భూపాలపల్లి సింగరేణి ఏరియా అధికార ప్రతినిధి తుకారాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ దవాఖాన వైద్యుల ఆధ్వర్యంలో బ్రెస్ట్ (రొమ్ము) స్క్రీనింగ్ క్యాంప్ ఉంటుందన్నారు. 45 ఏండ్లకంటే ఎక్కువ ఉన్న మహిళా ఉద్యోగులు, ఉద్యోగుల భార్యలు క్యాంపునకు హాజరుకావచ్చని తెలిపారు. అర్హత గల మహిళలు జూన్ 24 నుంచి 29 వరకు భూపాలపల్లి సింగరేణి ఏరియా దవాఖానలోని రూమ్ నంబర్ 18లో తమ పేరును నమో దు చేసుకోవాలని సూచించారు. మ హిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ Urgent Requirement for Corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali: 12th & Best Talking Skills. Vacancies-30, Sal+Incentives etc., Job Location: HNK. Cont: 9032744373.
NTW-7701

EDUCATION

★ రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

విద్యార్థినికి ఆర్థిక సాయం

కన్నాయిగూడెం, జూన్ 17 : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన ఆలం శ్వేత ఉన్నత చదువులకు పోలీసుల ఆర్థిక సాయం చేశారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేక ఉన్నత చదువుకు దూరం కావాల్సి వసుందని దాతలు ఆదుకోవాలని శ్వేత కోరింది. విషయం తెలుసుకున్న ఎస్సై సురేశ్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు సోమవారం శ్వేతకు రూ.20 వేలు అందించారు.

భూపాలపల్లి రూరల్ : బక్రీద్ వేడుకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ఏటూరునాగారం : ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మంగపేట : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

త్యాగానికి ప్రతీక బక్రీద్

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో వేడుకలు
- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

నమస్తే నెట్‌వర్క్ : త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పం డుగను సోమవారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాలు, మసీదుల్లో నమాజ్ చేశారు. అనంతం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మత గురువులు దైవ సందేశాన్ని వినిపించారు. అనంతరం చనిపోయిన ఇంటి పెద్ద సమాధులను సందర్శించారు. ఆయా జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త అంచెంచలమైన భక్తి త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందని మంత్రి సీతక్క ములుగులో అన్నారు. గణపురం మండలం చెల్పూర్, భూపాలపల్లి పట్టణంలోని బాంబులగడ్డ ఈద్గాలో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని ముస్లింల ఇళ్లకు వెళ్లి షీర్ ఖుర్మా (సేమియా) రుచి చూశారు.

వెంకటాపూర్ : బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు

ములుగు రూరల్ : జడ్పీ కోఆప్షన్ సభ్యుడిని ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుతున్న అశోక్

చిట్యాల : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కాటారం: ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

టేకుమట్ల: బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సై ప్రసాద్

పలిమెల : లెంకలగడ్డ మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ప్రజావాణి సమస్యలు త్వరగా పరిష్కరించాలి

టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మల్చూర్‌నాయక్

కృష్ణకాలనీ, మే 17 : ప్రజావాణిలో వచ్చిన సమస్యలను పెండింగ్‌లో ఉంచవద్దని వీలైనంత త్వరగా పరిష్కరించాలని టీజీ ఎన్పీడీసీఎల్ జయశంకర్ భూపాలపల్లి సూపరింటెండెంట్ ఇంజినీర్ బీ మల్చూర్ నాయక్ అన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయం, భూపాలపల్లి సబ్‌స్టేషన్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ మొదటి రోజు కావడంతో ఫిర్యాదుదారులు తక్కువ మంది వచ్చినప్పటికీ వారి సమస్యలు అక్కడిక్కడే పరిష్కరించామన్నారు. జిల్లాలోని ప్రజలు ప్రతి సోమవారం విద్యుత్ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణిలో సమస్యలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ నాగరాజు, ఏఈ విశ్వాస్‌రెడ్డి, సబ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

'విద్యుత్ ప్రజావాణి' కి దరఖాస్తులు నిల్

మహదేవపూర్: మండలకేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాల యంలో సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమానికి వినియోగదారుల నుంచి మొదటి రోజు ఒక్క దరఖాస్తు కూడా రాలేదని మండల విద్యుత్ శాఖ అధికారి శ్రీకాంత్ వెల్లడించారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్నాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ప్రజావాణిలో వినియోగదారులు, రైతులు వారి సమస్యలను విన్నవించాలని సూచించారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ప్రజావాణి

వెంకటాపురం (నూగూరు) : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో సోమవారం విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ప్రజావాణి కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ అధికారులు నిర్వహించారు. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. విద్యుత్ శాఖ ఏఈ సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

140 రోజుల ధాన్యాన్ని పండించాలి

పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాబూరావు

గణపురం, జూన్ 17: గణప సముద్రం ఆయకట్టు పరిధిలోని రైతులు 140 రోజుల సన్నరకం వరి పంటలు మాత్రమే వేయాలని సొసైటీ వైస్ చైర్మన్ సిరిగినేని బాబూరావు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో జరిగిన రైతుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వర్షాకాలంలో పండించే పంటల సాగు, నీటి విడుదలపై చర్చించారు. ఆయకట్టు రైతులందరం పంటలు ముందస్తుగా సాగు చేయడం ద్వారా నవంబర్ లోపు వరి కోతలు పూర్తి చేయాలని తీర్మానం చేసుకున్నారు. ఆ కాపీని ఇరిగేషన్ అధికారులకు నివేదించగా రైతుల అభీష్టం మేరకు సోమవారం గణప సముద్రం నుంచి నీటిని విడుదల చేశారు. మళ్లీ డిసెంబర్‌లో యాసంగి వరి నార్లు పోసేలా రైతులు సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్ర మంలో ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ గుర్రం సురేశ్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

వర్షాకాల పంటకు నిర్ణయాలు ప్రకటిస్తున్న రైతులు.

ముంపు ప్రాంతాల్లో పరిరక్షణ చర్యలు చేపట్టాలి

ఏటూరునాగారం, జూన్ 17 : జిల్లాలో ముంపు ప్రాంతాల పరిరక్షణకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, బండారు రవికుమార్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం సీపీఎం జిల్లా స్థాయి సమావేశాన్ని నాయకుడు దావూద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వరదలొచ్చినప్పుడు కొండాయి, ప్రాజెక్టు నగర్ గ్రామాల్లో పది మంది వరకు చనిపోయారిని, ఇలాంటి సంఘటలను పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏటూరునాగారం నుంచి మంగపేట వరకు గోదావరి కరకట్ట నిర్మాణం త్వరగా చేపట్టాలని డిమాండ్ చేశారు. వైద్య శిబిరాలు గ్రామాల్లో ఏర్పాటు చేయాలని, అధికారులు పర్యవేక్షించాలని కోరారు. వాజేడు మండలం జగన్నాథపురంలో వైద్య శిబిరాలు నిర్వహించినప్పటికీ జ్వరాలు తగ్గుముఖం పట్టడం లేదని, దీనిపై ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. పోడు భూముల్లో అటవీశాఖ అధికారుల దాడులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు సాంబశివ, రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతి, చిట్టిబాబు, కుమ్మరి శ్రీను, గఫార్ పాషా, చిన్న, రాజేశ్, చిరంజీవి పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకుల వేలాన్ని మానుకోవాలి

భూపాలపల్లి రూరల్, జూన్ 17: ఆరు బొగ్గు బ్లాకులను వేలం వేసే తప్పుడు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య అన్నారు. సోమవారం తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే దేశం లో ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను అదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలు, బహుళజాతి కంపెనీలకు అప్పుజెప్పారని అన్నారు. బొగ్గు బ్లాకులను వేలం వేసే కుట్ర ను కార్మిక వర్గం తిప్పి కొట్టాలని, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గతంలో కార్మికుల సమస్యలు తీర్చుతానని హామీ ఇచ్చి లోక్‌సభ ఎన్నికల అనంతరం పట్టించుకోవడంలేదన్నారు. టీఎస్‌యూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి రాజన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవి సత్యం, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, జైపాల్‌సింగ్, గుడిసెల శ్రీహరి పాల్గొన్నారు.

లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

ములుగురూరల్, జూన్ 17 : చిన్నారిపై లైంగికదాడికి పాల్పడిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలని కోరుతూ బంజారా నాయకులు డిమాండ్ చేశారు. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని సోమవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల జీవితాలను ఛిద్రం చేస్తున్న వారిని నేరం జరిగిన 24గంటల్లో ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను పటిష్టం చేయాల్సి అవసరం ఉందన్నారు. ఈ ర్యాలీలో భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పోరిక రవీందర్‌నాయక్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, బీఆర్ఎస్ నాయకుడు భూక్యా జంపన్న, బంజారా నాయకుడు పాడ్య కుమార్ పాల్గొన్నారు.

సీఐగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

ఏటూరునాగారం, జూన్ 17 : ఏటూరునాగారం సీఐగా అనుముల శ్రీనువాస్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ సీఐగా పని చేస్తున్న మండల రాజును ఐజీకి అటాచ్డ్ చేస్తూ బదిలీ చేశారు. కాగా, ములుగు సీసీఎస్‌లో సీఐగా పనిచేస్తున్న ఏ శ్రీనువాస్‌ను ఏటూరునాగారం బదిలీ చేశారు. సీఐకి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

బాధితుడికి గండ్ర జ్యోతి పరామర్శ

కృష్ణకాలనీ, మే 17 : మున్సిపల్ పరిధి కారల్ మార్క్స్ కాలనీ చెందిన గండ్ర దంపతుల వీరాభిమాని కళ్లెపల్లి ప్రేమ్‌కుమార్ మామయ్యపురం శ్రీనాథ్ అనారోగ్యంతో బాధపడుతుండగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సోమవారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలు తెలుసుకొని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ వైస్ చైర్మన్ హరీశ్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, కౌన్సిలర్లు ఎడ్ల మౌనికా శ్రీనివాస్, రజితామల్లేశ్, శిరీషా దేవేందర్ రెడ్డి, జక్కం రవికుమార్, నాయకులున్నారు.

పురుగుల మందుతాగి ఒకరి మృతి

వాజేడు, జూన్17 : మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని శ్రీరామ్‌నగర్ గ్రామంలో సోమవారం జరిగింది. ఎస్సై హరీశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పూనెం ప్రసాద్ (50) మొదటి భార్య శ్రీదేవితో మనస్పర్ధలు తలెత్తడంతో పదేండ్ల క్రితం వాజేడుకు చెందిన అనూషను రెండో వివాహం చేసుకున్నాడు. ట్రాక్టర్ నడుపుతూ శ్రీరామ్‌నగర్‌లో ఉంటున్నా డు. మద్యానికి బానిసై వచ్చిన డబ్బులతో నిత్యం తాగుతూ అనూషతో గొడవ పడుతుండేవాడు. సోమవారం ఉదయం మద్యం తాగి రాగా భార్య మందలించడంతో ఆమెతో గొడవకు దిగి తాగిన మత్తు లో పురుగుల మందు తాగి రైతు వేదిక వద్ద పడిపోయాడు. గమనించిన గ్రామస్తులు వా జేడు ప్రభుత్వ దవాఖానకు తరలించి అక్క డి నుంచి ఏటూరునాగారం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు హే మంత్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

తెరుచుకోని సర్వాయిపేట సబ్ స్టేషన్ తలుపులు

మొదటి రోజే మూసేశారు

పలిమెల, జూన్ 17 : విద్యుత్ సమస్యల పరిష్కారానికి టీజీ ఎన్పీడీసీఎల్ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కాగా, మొదటి రోజు పలిమెల సెక్షన్ పరిధిలోని సర్వాయి సబ్‌స్టేషన్‌లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాల్సి ఉంది. ప్రజావాణికి మండలంలోని బూర్గుగూడెం తదితర గ్రామాల నుంచి వచ్చిన విద్యుత్ వినియోగదారులు సబ్‌స్టేషన్ తలుపులు మూసి ఉండటంతో వెనుదిరిగారు. ఈ విషయంపై కాటారం ఏడీఈని వివరణ కోరగా వినియోగదారులకు మరింత చేరువ చేసి వారి సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ ప్రజావాణి ఎన్పీడీసీఎల్ ఏర్పాటు చేసిందన్నారు. మండల ఏఈ ఇతర అధికారులు అందుబాటులో ఉండి వినియోగదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం నిర్వహించకుండా విధులకు గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకుంటున్నట్లు ఏడీఈ తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

మల్హర్, జూన్ 17: విద్యుదాఘాతంతో యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని చిగురుపల్లి గ్రామంలో జరిగింది. కొయ్యూరు ఎస్సై నరేశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెంది దుద్దిళ్ల నిశాంత్ (30) ఇంటి వద్ద బోర్ మోటర్ వైర్‌ను పైకి కడుతుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌తో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య సృజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. నిశాంత్‌కు నాలుగు నెలల క్రితమే వివాహం జరిగింది.

పోలీస్ అధికారుల బాధ్యతల స్వీకరణ

ములుగు, జూన్17 (నమస్తే తెలంగాణ)/ ములుగు రూరల్/ ఏటూరునాగారం/ వాజేడు : బదిలీపై వచ్చిన పలువురు పోలీస్ అధికారులు సోమవారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు స్వీకరించారు. పస్రా నుంచి బదిలీపై వచ్చిన శంకర్ ములుగు సీఐగా బాధ్యతలు స్వీకరించారు. అలాగే ములుగు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా సీహెచ్ వెంకటేశ్వర్‌రావు, ఏటూరునాగారం ఎస్సైగా తాజుద్దీన్, వాజేడు ఎస్సైగా ఆర్ హరీశ్ ఆయా స్టేషన్లలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు నిమిత్తం వచ్చే ప్రజలకు తగిన న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు విధులు నిర్వర్తిస్తామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

బాధ్యతలు తీసుకుంటున్న శంకర్

వెంకటాపూర్ ఎస్సైగా సతీశ్ బాధ్యతలు..

వెంకటాపూర్, జూన్ 17: వెంటకటాపూర్ ఎస్సైగా జక్కుల సతీశ్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో ఇక్కడ పని చేసిన చల్లా రాజు బదిలీపై జిల్లా కేంద్రానికి వెళ్లారు. కోడిశాల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న సతీశ్ బాధ్యతలు తీసుకొని, మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ప్రజల సహకారం మరువలేనిది : ఎస్సై రాజు

మండల ప్రజల సహకారం మరువలేనిదని వెంకటాపూర్ ఎస్సైగా విధులు నిర్వర్తించి, బదిలీపై వెళ్తున్న చల్లా రాజు అన్నారు. సోమవారం ఆయన పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. తనకు ఎళ్లవేళలా సహాయ సహకారాలు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు డయల్ యువర్ డీఎం

ములుగురూరల్, జూన్ 17 : ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలను పరిష్కారానికి నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కంట్రోలర్ బైకాని మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి 11 వరకు నిర్వహించే డయల్ యువర్ డీఎంలో ప్రయాణికులు తమ సమస్యలను ఫోన్ నంబర్ 9959226048కు కాల్ చేసి, డిపో మేనేజర్‌కు వివరించాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల ప్రయాణికులు సమస్యలను తెలుపొచ్చని తెలిపారు.

క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందజేత

ఏటూరునాగారం, జూన్ 17 : మండల కేంద్రానికి చెందిన స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులకు బదిలీపై వెళ్తున్న సీఐ రాజు సోమవారం స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. ఇటీవల నిర్వహించిన అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో పలువురు క్రీడాకారులు మెడల్స్ సాధించడంతో వారికి క్రీడా సామగ్రి అందిస్తానని ఇచ్చిన హామీ మేరకు.. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో సామగ్రిని అందజేశారు. బదిలీపై వెళ్తున్నప్పటికీ ఇచ్చిన హామీ ప్రకారం.. క్రీడా సామగ్రి అందజేసిన సీఐకి కోచ్ కుమారస్వామి కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సీఐ శ్రీనువాస్ పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

మంగపేట, జూన్ 17 : మండలంలోని కమలాపురంలో కొద్ది రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న కట్ట కొమురయ్యకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ధనసరి సూర్య రూ. 20 వేల నగదు, 50 కేజీల బియ్యం సోమవారం అందజేశారు. అనంతరం ఇటీవల పాము కాటుకు గురై మృతి చెందిన గందాలరాణి కుటుంబాన్ని పరామర్శించారు. వడ్డెరకాలనీలో ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన కాంగ్రెస్ నాయకుడు వేముల శ్రీనువాస్‌ను కూడా పరామర్శిచారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు భగవాన్‌రెడ్డి, జగదీశ్, పున్నారావు, రవి, సాంబరెడ్డి, గౌతమ్, రాంబాబు, చలపతిరావు, అశోక్, సతీశ్, సుధాకర్ ఉన్నారు.

ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం

తాడ్వాయి, జూన్ 17 : మండలంలోని మేడారం జాతర పరిసర ప్రాంతాల్లోని దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాస్‌లను సోమవారం సమ్మక్క-సారలమ్మల పూజారులు, అభ్యుదయ యువజన సంఘం సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దుకాణాల్లో ప్లాస్టిక్‌ను వినియోగించవద్దని ఆదివారం పూజారులు ముమ్మర ప్రచారం చేశారు. అయినప్పటికీ వ్యాపారులు పాస్టిక్ వినియోగిస్తుండడంతో పలు దుకాణాల్లో తనిఖీలు చేసి, ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. మరో సారి ప్లాస్టిక్ వినియోగించినట్లు తెలిస్తే కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.

మావోయిస్టుల ఫ్లెక్సీల ఏర్పాటు

మహదేవపూర్, జూన్ 17 : మండలంలోని సూరారం, అంబట్‌పల్లి గ్రామాల్లో సోమవారం పోలీసులు మావోయిస్టుల ఫ్లెక్సీలను ఏర్పాటు చచేశారు. మావోయిస్టులు, అనుమానిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. మావోయిస్టుల సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడంతోపాటు నగదు ప్రోత్సాహకం అందిస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

గణపురం, జూన్ 17: మండలంలోని చెల్పూర్ కేటీపీపీ ప్రధాన రహదారిపై సోమవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో కేటీపీపీలో ఆర్టిజన్‌గా విధులు నిర్వర్తిస్తున్న కొండెంగ శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. చుట్టు పక్కల వారు గమనించి వెంటనే 108 వాహనం ద్వారా జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు.

గోదావరిలో గల్లంతైన మృతదేహం లభ్యం

కాళేశ్వరం, జూన్ 17 : కాళేశ్వరంలోని త్రివేణి సంగమ గోదావరి నదిలో వరంగల్ పట్టణానికి చెందిన గరికపాటి అఖిల్ (19) మృతదేహం సోమవారం లభ్యమైంది. కుటుంబ సభ్యులతో కలిసి గోదావరిలో స్నానం చేస్తుండగా ఆదివారం ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. గంగపుత్రులు, పోలీసులు గోదావరిలో గాలిస్తుండగా సోమవారం ఉదయం మృతదేహం దొరికింది. మహదేవపూర్ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వన్యప్రాణి మాంసం లభ్యంపై విచారణ

ఏటూరునాగారం, జూన్ 17 : కన్నాయిగూడెం మండలం ఏటూరులో ఇటీవల కారులో స్వాధీనం చేసుకున్న వన్యప్రాణి మాంసంపై విచారణ కొనసాగుతోంది. ఏటూరులోని ఓ ఇంట్లో అడవి జంతువు మాంసం ఉన్నట్లు సమాచారం రావడంతో అటవీశాఖ అధికారులు సోదాలు చేపట్టగా కారులో మాంసం దొరికింది. దానిని స్వాధీనం చేసుకున్న అధికారులకు కారును ఏటూరునాగారం తరలించారు. మాంసాన్ని పరీక్ష నిమిత్తం హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. మంగళవారం ల్యాబ్ నుంచి రిపోర్టు వస్తుందని, దాని ఆధారంగా చర్యలు ఉంటాయన్నారు. బాధ్యులపై వన్యప్రాణి చట్టం ప్రకారం కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు అటవీశాఖ అధికారి తెలిపారు.

ఆదమరిస్తే అంతే ..

మహదేవపూర్,జూన్ 17 : మండలంలోని పెద్దంపేట బ్రిడ్జి సమీపంలోని ప్రధాన రహదారి ధ్వంసమైన గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఈ దారి గుండా వెళ్లేందుకు వాహనదారులు జంకుతున్నారు. పెద్దంపేట గ్రామంతో పాటు పలిమెల మండలంలోని గ్రామాలకు ఈ రహదారే దిక్కు. ప్రమాదం పొంచి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ధ్వంసమైన రహదారి